

# జనం కోసం జేపి
# సురాజ్యయాత్ర

## చిన్న రైతులు, కౌలు రైతుల
## కోసం జేపి

### మన సమస్యలు వినడానికి వస్తున్నారు
### చెప్పడానికి రండి



లోక్‌సత్తా

ప్రజలే ప్రభువులు

సొంత భూమి ఉన్నవారు, కౌలు చేసుకుంటున్న వారు... ఇద్దరూ రైతులే
అందుకే రైతుకిచ్చే ప్రతి పథకమూ కౌలురైతుకీ అందించాలి
కానీ, మన ప్రభుత్వాల విధానాలు
కౌలు రైతుకి అవకాశాలే రాకుండా చేస్తున్నాయి
సొంతభూమి ఉన్న రైతునూ కుంగదీస్తున్నాయి.

పంటకు న్యాయమైన ధర వస్తే, కౌలుదారయినా,
సొంతభూమి ఉన్న రైతయినా లాభపడతారు.
కానీ సరిగ్గా ధర వచ్చే సమయానికి ఎగుమతుల్ని ఆపేసి దిగుమతులంటారు.
ధరలు పెరగకుండా కంట్రోల్ చేస్తూ రైతు నోట్లో మట్టి కొడతారు.

కులం, పంట, పార్టీ అంటూ చీలికలు పేలికలుగా ఉన్న గ్రామీణ రైతులకు
పాపం నోరు లేదు కదా! అందుకే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా
మన మీడియాకు పట్టదు, నాయకులకూ పట్టదు.

పంటపండినా, ఎండినా రైతుకు నష్టం తప్పదు.
పంటలను పారబోసుకుని నిరసన తెలిపితే,
ఏ ముంబయినో, ఢిల్లీనో ముట్టడిస్తే, వెరైటీగా ఉందనో,
సెగ తగిలో మీడియాలో కాస్త కవరేజీ పెంచుతారు. కానీ రైతు సమస్యలపై మాత్రం
చర్చ ఉండదు.

రైతుల పంటలపై వ్యాపారాలు చేసే దళారీలు కార్లు కొంటున్నారు కానీ,
రైతులు మాత్రం కన్నీరు పెడుతున్నారు.

**పంట ఏదైనా నష్టం వస్తే అది రైతుకే**
**లాభం వస్తే అది దళారీకే.**
**ఎన్నాళ్ళిలా ?**

స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేస్తాం,
వ్యవసాయాన్ని పండగ చేస్తాం వంటి ఎన్నికల హామీలు,
రైతే రాజు వంటి నినాదాలు, బిరుదులు ఇంకెంతకాలం?

* అంగట్లో అన్ని అవకాశాలున్నా వ్యవసాయం ఎందుకు లాభసాటి కావటం లేదు?
* రైతుకు ఆదాయం ఎందుకు పెరగటం లేదు?
* సరైన విత్తనాలు, తేలిగ్గా రుణాలు ఎందుకు అందటం లేదు?
* రైతులకు రుణమాఫీ చేసినా ఆత్మహత్యలు ఎందుకు ఆగటం లేదు?
* ఈ సమస్యలన్నింటికీ ప్రకృతి శాపం కాదు, పాలకుల పాపమే కారణం కాదా?

రైతుల్ని లంచాల పేరుతో పీడించకుండా పౌర సేవల చట్టం తెద్దాం,
రైతు కుటుంబాలకు మంచి ఆరోగ్యం, రైతు బిడ్డలకు
మంచి చదువు ఉచితంగా అందించైనా రైతుకు కొంత అండగా నిలుద్దామన్న
కనికరాన్ని ఒక్క పాలకుడైనా ఎందుకు చూపడం లేదు..?

రండి..వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకుంటూ,
రైతుగా, కౌలురైతుగా తలెత్తుకుని ఎలా బతకాలో చర్చిద్దాం.

పార్టీలకతీతంగా మన సమస్యలు తెలుసుకోవడానికి,
మనతో చర్చించడానికి, అందరికీ ఆమోదయోగ్యమైన,
వెంటనే అమలు చేయగల పరిష్కారాలు సాధించడానికి,
మనతో కలిసి మార్పు కోసం పోరాడటానికి
లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాష్ నారాయణ్
మన ఊరికి వస్తున్నారు.

**జనం కోసం జెపి చేస్తున్న ఈ సురాజ్య యాత్రలో పాల్గొందాం.**
**మంచి మార్పుకి పునాది వేద్దాం.**

**- లోక్ సత్తా**





# జెపి తో కనెక్ట్ అవండి

**మన సమస్యల పరిష్కారం కోసం పార్టీలకి అతీతంగా,**
**చర్చలు కార్యక్రమాల్లో ముమ్ముందూ భాగమవుదాం...**
**మార్పుని సాధించుకుందాం....**

లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాష్ నారాయణ్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సామన్య మధ్యతరగతి కుటుంబం లో పుట్టి, దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో వైద్యవృత్తిని వదిలి IAS కు వచ్చారు. 16 ఏళ్ళు IAS అధికారిగా నభూతో అన్నట్లు తెలుగునాట పలు జిల్లాలలో సేవలు అందించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో 8,000 మంది నిర్వాసితులకు శిక్షణనిప్పించి ఉద్యోగాలు అందించటం నుంచి ప్రకాశం జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు పైగా, ఎకరాకు కేవలం రూ.2,000తో సాగునీరు అందించటం వంటి వాటి దాకా, అసమాన విజయాలను సాధించి చూపారు. ఎంత నిజాయితీ, సామర్ధ్యం ఉన్నా, వ్యవస్థ సక్రమంగా లేనందున 20 శాతం ఫలితాలను మాత్రమే సాధించగలుగుతున్నానని భావించి, 80 శాతం ఫలితాలను సాధించే వ్యవస్థ నిర్మాణం కోసం ఐఏఎస్ కు రాజీనామా చేసి రాజకీయ, పాలనా సంస్కరణల కోసం లోక్ సత్తా ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలం కూడా తీసుకోని ప్రజల కలెక్టర్ జేపీ. పెన్షన్ గురించి కూడా ఆలోచించకుండా పదవికి రాజీనామా చేశారు.

పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేకుండా లోక్ సత్తా ఉద్యమం ద్వారా దాదాపు 16 పెద్ద సంస్కరణలను సాధించారు. విద్యను, ఆరోగ్యాన్ని రాజకీయానికి కేంద్రబిందువు చేయడానికి పునాది వేశారు. ఇప్పటి దాకా రెండు లక్షల మంది యువతీ యువకులకు ప్రజాస్వామ్య సంస్కరణలపై ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(F.D.R), లోక్ సత్తా ద్వారా శిక్షణనిచ్చారు. పెట్రోల్ బంకుల్లో కల్తీలను అరికట్టడం దగ్గర్నుంచి ఉన్నత న్యాయస్థానాల్లో జడ్జీల నియామాకాల వరకూ, గత 20 ఏళ్లుగా ఉద్యమకారునిగా, పార్టీపరంగా, పార్టీలకతీతంగా జేపీ చేసిన కృషి వల్ల ఈ దేశానికి కొన్ని లక్షల కోట్ల లాభం చేకూరింది. 2జీ స్కామ్ లో లైసెన్సులు రద్దు చేయించి, వేలం పద్ధతి తేవడం వలనే కనీసం రూ.4 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. రైతులు, యువత, మహిళలు, బీసీలు, దళితులు అపారంగా లాభపడ్డారు. లోక్ సత్తా కృషి, సాధించిన విజయాల గురించి సంస్థ ప్రచురణల్లో, ఈ వెబ్ సైట్లలో చదవచ్చు.

www.fdrindia.org, www.youthforbetterindia.com

మన సమస్యల పరిష్కారం కోసం, అందరికీ ఎదిగే అవకాశాలను కల్పించటం కోసం, మనదేశాన్ని గొప్ప దేశంగా నిలపడం కోసం, అవినీతి, పేదరికం, వివక్ష లేని సమాజం కోసం, 'యూత్ ఫర్ బెటర్ ఇండియా' కార్యక్రమాల్లో తప్పక పాల్గొనండి. వివరాలకు..

www.facebook.com/jploksatta www.twitter.com/jp-loksatta

**మనం కాకపోతే ఇంకెవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?**

**407, Tulips Apartment, Opp Erramanzil, Hyderabad**